

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 30 | మే | 2025 | పేజీలు : 17






## ధాన్యం సేకరణలో దేశంలోనే

# తెలంగాణ నెంబర్ వన్

- నకిలీ విత్తనాలు, ఎరువుల అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి
- జూన్ 6వ తేదీ నాటికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలి
- జూన్ 2న గ్రామ పాలన అధికారులను నియమించబోతున్నాం
- జూన్ 3 నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్ , మే 29, మేజర్ న్యూస్ : దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని. నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకో వాలని కలెక్టర్లు ఎస్పీలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా లో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు

మిగతా 2లో..

## బయ్యారంలో వికసించిన మే పుష్పం



6 లో



2 లో

## తెలంగాణ అధికారుల పనితీరు బాగుంది

మాల్దీవు అధికారుల బృందం కితాబు

## పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన క్రైమ్స్ ఏసిపి




6 లో

# ధాన్యం సేకరణలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్

మొదటి పేజీ తరువాయి..

ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి సంబంధించిన అంశాలపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను ఉక్కుపాదంతో అరికట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా విక్రయించకుండా నకిలీ ఎరువులు, విత్తనాలను అరికట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే పీడీ యాక్ట్ ను నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిలో ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. రాష్ట్రంలో అంచనాలకు మించి 160 శాతం ధాన్యం అధికంగా వచ్చిందన్నారు. దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో (ఖరీఫ్, రబీ రెండు సీజన్లో) తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం లో ఉందన్నారు. ధాన్యం అంశానికి సంబంధించిన తలెత్తుతున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముందస్తుగానే వర్షాలు పడుతుండడంతో ధాన్యం తడిసిందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 85 శాతం ధాన్యము కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రజా ప్రతినిధులు, అధికారులకు మంత్రి అభినందనలు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరగాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారులకు ఏజ్ లిమిట్ లేదని పేర్కొన్నారు. అత్యంత నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ సంవత్సరంలో ఇల్లు నిర్మించుకోలేని లబ్ధిదారులు ఎవరైన ఉన్నట్లయితే వచ్చే ఏడాది వారు కట్టుకునే విధంగా కలెక్టర్లు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం సాయంత్రం నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాకు సంబంధించి తాను సంతకం చేసిన ఫైళ్లను వెంటనే ఆయా జిల్లాల కలెక్టర్లు మంజూరు పత్రాలను సంబంధిత ఎమ్మెల్యే లను అందజేయాలన్నారు. పేదోడి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుందన్నారు. గత పదేళ్లుగా ఇండ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కలెక్టర్లు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను ప్రభుత్వం అందిస్తుందని, రవాణా ఖర్చులు మాత్రం లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లాల కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారుల పేర్లతో కూడిన బఫర్ జాబితాను రూపొందించాలన్నారు. ఇచ్చిన ఆదేశాలను నిర్లక్ష్యం చేయొద్దని అధికారులకు ఆదేశించారు. మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. సాదా బైనామా విషయం కోర్టు లో ఉందని, కోర్టు సెలవులు పూర్తికాగానే ఈ విషయమై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. రైతులు, భూములు ఉన్న వారిని ఇబ్బందులు పెట్టొద్దన్నారు. రైతులను ఇబ్బందులను పెడితే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యమని పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీ నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించాలని, స్వీకరించిన దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించాల న్నారు. జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ





సందర్భంగా ఉదయం జిల్లా కేంద్రంలో కార్యక్రమం నిర్వహించాలని, అదే రోజు మధ్యాహ్నం నియోజకవర్గ కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయాలన్నారు.

### అధికారులతో పాటు రైతులను కూడా భాగస్వామ్యం చేయాలి ; మంత్రి కొండా సురేఖ

నకిలీ విత్తనాలు ఎరువులు నియంత్రణకు ఏర్పాటు చేసిన కమిటీలో అధికారులతో పాటు రైతులను కూడా భాగస్వామ్యం చేయాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. బ్లాక్ మార్కెట్ కు విత్తనాలు ఎరువులు తరలకుండా





అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ క్రియాశీలకంగా పనిచేస్తూ నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల ద్వారా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలకువలపై అవగాహన కల్పించాలన్నారు. అటవీ, రెవెన్యూ, ఎండోమెంట్ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### తడిసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి; విప్ రామచంద్రు నాయక్

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వ విఫ్ రామచంద్రు నాయక్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

### 1 లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం; కలెక్టర్ ప్రావీణ్య

జిల్లాలో 157 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య తెలిపారు. దాదాపుగా 40 శాతం ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇతర జిల్లాల నుండి కూడా జిల్లాకు ధాన్యం వచ్చిందన్నారు. ఇంకా దాదాపు పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందన్నారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 9070 ఇందిరమ్మ ఇండ్లు హనుమకొండ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 4310 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్బన్ ప్రాంతంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 933 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో నడికూడ మండలం ఎంపికైందని, ఆ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు.

### 1 లక్ష 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేశాం: కలెక్టర్ డాక్టర్ సత్య శారద

రబీ సీజన్ లో జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, 187 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఒక లక్ష 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 11 వేల ఇందిరమ్మ ఇండ్లు వరంగల్ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 6853 ఇండ్లు మంజూరు చేసినట్లు, వాటికి ప్రొసీడింగ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 612 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో ఎంపికైన వర్ధన్నపేట మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. అనంతరంములుగు, మహబూబాబాద్, జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు ఆయా జిల్లాల్లో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతికి సంబంధించిన వివరాలను సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ నకిలి విత్తనాలు ఎరువుల నియంత్రణపై డీఎస్పీ స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఉండాలన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగిందని పేర్కొన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు.



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో 95 శాతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని అన్నారు. ఇతర జిల్లాల నుండి తన నియోజకవర్గంలోని మిల్లులకు ధాన్యం వస్తుందని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించి చర్యలు చేపట్టాలన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ట్రక్ షీట్ లు కొనుగోలు కేంద్రంలో ఇవ్వడం లేదన్నారు. ట్రక్ షీట్లు ఇప్పటికైనా అందించాలన్నారు. సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్, టీఎస్ దివాకర, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, ఎస్పీలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ అధికారుల పనితీరు బాగుంది

### మాల్దీవు అధికారుల బృందం కితాబు

వరంగల్, మే 29, (మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ అధికారుల పని తీరు, ప్రజలకు అందించే సేవలు, రికార్డుల నిర్వహణ, పథకాల అమలు తీరు ఎంతో బాగుందని మాల్దీవ్స్ స్థానిక పరిపాలన మండలి అధికారుల బృందం కితాబిచ్చారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం మాల్దీవుల 30 మందితో కూడిన బృందం జిల్లాలో అమలు అవుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అడిట్,అభివృద్ధి కార్యకలాపాల తీరును క్షేత్రస్థాయిలో అధ్యయనానికి అకౌంట్స్ ఆఫీసర్లు ఆడిటర్లు, నగర కౌన్సిలర్లు ఆటోలు కౌన్సిలర్లు అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం వరంగల్ జిల్లా లోని జడ్పీ డి కార్యాలయం, డి ఆర్ డి ఓ కార్యాలయం, గీసుకొండ, గీసుకొండ మండలంలోని మరియాపురం, వర్ధన్నపేట మండలాలను మూడు రోజులపాటు సందర్శించి గురువారం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ని కలిసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ డి కౌసల్య దేవి, డిపిఓ కల్పన, జెడ్పి డిప్యూటీ సీఈవో వసుమతి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



రాయపర్తి,మే 29(మేజర్ న్యూస్ సూర్య):పాలకుర్తి నియోజక వర్గానికి 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు గురువారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ లు పార్టీ శ్రేణులతో కలసి పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గానికి రెండు వందల కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి ఫలితంగానే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూలును మంజూరు చేసినట్లు వారు తెలిపారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల నిరుపేద విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్య అందించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్, నంగు నూరి అశోక్, భూక్య సమ్మయ్య, ఎసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఎండీ ఆఫ్రోజ్,చిర్ర మల్లయ్య,కుంట రమేష్,ఐరెడ్డి ఎల్లారెడ్డి,చెవ్వు కాశీనాదం కాంచనపల్లి వణిజరాణి ,ఎస్ కె రఫీక్,గుగులోత్ యాకుబ్, నేతా వత్ కిషన్,చెడుపాక వెంకట్, పిరాని ప్రవీణ్,బండి రాజేంద్ర ప్రసాద్,ఉబ్బని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### కెసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించిన ఘనత ఉద్యమకారులదే

చెన్నారావుపేట, మే 29 , మేజర్ న్యూస్ సూర్య :అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ గురువారం మండల పరిధిలోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ ఆధ్వర్యంలో మండల ఫోరం నాయకులు స్వామి వివేకానంద విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులను పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల పోరం జిల్లా ఉపాధ్యక్షుడు, మండల ఇన్చార్జి మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడ గాని రాజ వీరులు మాట్లాడుతూ. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూపాయలు 25 వేల పింఛన్ తోపాటు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ. 10 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఉచిత బస్సు, ట్రైన్ పాస్ ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు అమలు చేయాలని కోరుతూ గత ప్రభుత్వంపై మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రం కోసం తొలి దశలో 369 మంది. మలిదశలో సుమారు 1200 మంది అమరులైనరని, ఇంకా 400 మంది ఆచూకీ తెలియకుండా చేసిన గత ప్రభుత్వం ఉద్యమకారులను, కళాకారులను బాగా వాడుకొని అతి ఘోరంగా త్రొక్కి



వేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఉద్యమకారులు శ్రమించి బిఆర్ఎస్ ను ఓడగొట్టడానికి కీలక పాత్ర పోషించారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతల లింగమూర్తి, మేడిదల లక్ష్మణ్, శీలం రాజు, నూకల ముత్తయ్య, పరకాల కొమురయ్య, పాలకుర్తి వెంకన్న, బానోతు గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రొ.జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు రూ.10వేల విరాళం

గీసుకొండ మే 29 మేజర్ న్యూస్ (సూర్య)నర్సంపేట పట్టణకేంద్రంలో వల్లభ్ నగర్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ఆర్చ్ వద్ద, స్థానిక విశ్వకర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో,తెలంగాణ రాష్ట్ర జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ కాంస్య విగ్రహం ఏర్పాటు ఖర్చులకు గీసుగొండకు చెందిన సామాజిక సేవకులు తాటికొండ మల్లేశం రూ.10వేల విరాళాన్ని నర్సంపేట విశ్వకర్మ ట్రస్ట్ చైర్మన్ కురిమిళ్ళ సుదర్శనాచారి,సభ్యులు మొగులోజు కోటిలింగాచారి ,పబ్బోజు సత్యనారాయణ,కుదరుపాక జగదీశ్వర్ లకు అందజేశారు .ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు డా.శంకరభక్తుల సత్యం, అధికార ప్రతినిధి కర్ణకంటి రాంమూర్తి పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తో పేదలకు జాతీయస్థాయి కార్పొరేట్ విద్య



### - రూ.200 కోట్లతో నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం చరిత్రాత్మకం

### - సీఎం రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం

వర్ధన్నపేట 29 మేజర్ న్యూస్ సూర్య:యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ విధానంతో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉన్నతమైన నాణ్యమైన విద్యను ఉచితంగా అందిం చబడతదని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణలు అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ మంజూరు అయిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారా యణ, పట్టణ మైస సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తోందిన్నారు. ఇంటర్నెషనల్ స్టాండర్స్ తో అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. పేద, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉన్నతమైన నాణ్యమైన విద్యను అందించాలని ఆలోచన చేసిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు శాసనసభ నియోజకవర్గనికో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో 58 నియోజకవర్గాల్లో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూళ్లు మంజూరు కాగా అందులో భాగంగానే వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ప్రత్యేక చొరువతో వర్ధన్నపేట నియోజకవర్గానికి కూడా రూ.200 కోట్లతో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ మంజూరు కావడం జరిగిందని తెలిపారు.వర్ధన్నపేట నియోజకవర్గానికి రూ.200 కోట్లతో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి , అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు లకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతూ వారి ఇద్దరి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. గత పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థ పూర్తి నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూళ్ల ఏర్పాటు ద్వారా కుల, మతాలకు అతీతంగా అందరం ఒకటే అనేలా విద్యార్థులను తీర్చిదిద్దాబోతోంది తెలంగాణ సర్కార్ అని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఆధునాతన టెక్నాలజీతో నిర్మించనున్న ఈ ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రైవేట్ విద్యా రంగంలోనే కాదు దేశంలో కూడా ఎక్కడ లేవని తెలిపారు.ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్ 20 నుంచి 25 ఎకరాల్లో ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు ఖర్చు చేయబోతున్నారని తెలిపారు. ఇందుకుగాను రూ.11600 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. వర్ధన్నపేట శాసన సభ్యులు కేర్ నాగరాజు సహకారంతో మంజూరైన రూ.200 కోట్ల విలువైన ఇంటిగ్రెటెడ్ పాఠశాల నియోజకవర్గ లో వెనుకబడ్డ ప్రాంత ప్రజల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యకు పెద్ద పీట వేస్తున్న వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు. పేద విద్యార్థిని,విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యానందించాలనే ఉద్దేశ్యంతో ప్రజా ప్రభుత్వం వర్ధన్నపేట నియోజక వర్గానికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు అయిందని, వర్ధన్నపేట విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలు



రాయి,పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారన్నారు. ఈ ప్రాజెక్ట్ రాష్టానికి ,ముక్యంగా వర్ధన్నపేట నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ పోషాల వెంకన్న గౌడ్, ఎండి అఫ్సర్, అల్లంనేని కమలాకర్ రావు,మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్,తుమ్మల రవీందర్, భూక్యా శ్రీలత,మార్కెట్ డైరెక్టర్లు కర్ర మాలతి రెడ్డి, అంగోత్ నాను, టెంపుల్ డైరెక్టర్ ఖీమా నాయక్,మండల సీనియర్ నాయకులు మరుపట్ల సాయికుమార్, బెజ్జం పాపారావు, మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం,మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్,ఇల్లంద ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, గుంటీ కుమారస్వామి,ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిధుముళ్ళ భాస్కర్,సంకినేని దేవేందర్ రావు,కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్ళపెల్లి యాదగిరి గౌడ్,యువజన నాయకులు బూర అశోక్ గౌడ్, డీసీ తండా నాయకులు దేవేందర్ ,చంద్రు తండా నాయకులు భూక్యా యాకుబ్, కిషన్ నాయక్, మహిళ నాయకురాళ్ళు పాక సుజాత, రాజేశ్వరీ రెడ్డి,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర శ్రీకాంత్, చిటూ రి రాజు, ఆరేల్లి ప్రభాకర్,దుబ్బాక శివ,చెన్నారం లక్ష్మీనారాయణ, కర్ర శ్రీనివాస్ రెడ్డి, గజ్జెల సోమనార్సయ్య, బండా ఔతపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు దశరథం, దివిటిపెల్లి గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ మండల అధికార ప్ర తినిధి కంధికా ఏళ్ళాస్వామి,మాజీ కో ఆప్షన్ నంబర్ ఎండి అన్వర్,అంబేద్కర్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలియాస్,మండల నాయకులు చింత బాబు,నందిపాక భాస్కర్, ఎలికట్టే ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఆర్‌డిఓ గా బాలకృష్ణ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 29 మేజర్ న్యూస్: సిద్దిపేటలో అదనపు డిఆర్డిఓ గా పని చేస్తున్న బాలకృష్ణ భూపాలపల్లి డిఆర్డిఓగా నియమితులయ్యారు. ఇక్కడ డిఆర్డిఓ గా పనిచేస్తున్న నరేష్ జగిత్యాల జడ్పి డిప్యూటీ సీఈఓ గా బదిలీ అయ్యారు. నూతన డిఆర్డిఓ గా నియమితులైన బాలకృష్ణ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందచేశారు.

### యాసంగి ధాన్యం కొనుగోలు

## 66,030 మెట్రిక్ టన్నులు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 29 మేజర్ న్యూస్: యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురువా రం నాటికి 66,030 మెట్రిక్ టన్నులు రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.యాసంగి దాన్యం కొనుగోలుపై గురువారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10,833 మంది రైతుల నుండి 66,030 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. కొనుగోలు విలువ 153.19 కోట్లు కాగా ఇప్పటి వరకు 79.30 కోట్లు రైతులకు చెల్లించామన్నారు. గత సంవత్సరం ఇదే సీజన్ లో 39,675 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, గత సంవత్సరం సీజన్ కంటే ఈ సంవత్సరం సీజన్ లో 26355 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఈ సీజన్ లో ధాన్యం కొనుగోలు గణనీయంగా పెరిగినట్లు ఆయన స్పష్టం చేశారు.

# అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### సాగరం గ్రామంలో 33/11 సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

### వచ్చే 3ఏళ్లలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తాం

### సబ్ స్టేషన్ నిర్మాణంతో రైతులకు తీరనున్న విద్యుత్ కష్టాలు

జఫర్ గడ్, మే 29 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికే అందే విధంగా అధికారులు పార్టీ నాయకులు చూడాలని అదేవిధంగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా లబ్ధిదారులకు అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని సాగరం గ్రామంలో రెండు కోట్ల 29 లక్షల రూపాయలతో 33/11కేవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి గత నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా వర్చువల్ గా శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని నాలుగు నెలలలో పూర్తి చేసి సాగరం గ్రామ ప్రజలకు దసరా కానుకగా సబ్ స్టేషన్ ను అందుబాటులోకి తీసుకువస్తానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు ఉండకూడదు, రైతులకు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడానికి విద్యుత్ శాఖ ద్వారా లో ఓల్టేజ్ సమస్యలు ఉన్న చోట సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. సాగరం సబ్ స్టేషన్ నిర్మాణం నాలుగు నెలల్లో పూర్తి చేసి దసరా కానుకగా ప్రజలకు అందిస్తానని హామీ ఇచ్చారు. సాగరం గ్రామానికి బీటి రోడ్డు నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉందని అతి త్వరలోనే గర్నేపల్లి, తిడుగు, సాగరం మీదుగా జఫర్ గడ్ రోడ్డు వరకు బీటి రోడ్డు మంజూరు చేస్తానాని తెలిపారు. అలాగే గ్రామంలో 30లక్షల అంతర్గత సిసి రోడ్లు మంజూరు చేస్తానని అన్నారు. గ్రామంలో 16ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే మరో 20ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగేతే నాకు చెప్పండని వారి సంగతి నేనుచూసుకుంటానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 10ఏళ్ళు అధికారంలో ఉండి అభివృద్ధిని పట్టించుకుని వారు, అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు, కుటుంబమే పరమావధిగా వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు సంపాదించిన వారు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18నెలలోనే ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే 3ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటుందని వెల్లడించారు. 5ఏళ్ళు పూర్తి అయ్యాక ప్రజలే నిర్ణయిస్తారని... మీరు ఎందుకు తొందరపడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉంచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకు గ్యాస్ సిలిండర్ అందిస్తుందని వెల్లడించారు. ఇంత గొప్ప పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై, కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, ఆశీర్వాదలు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమీటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలయ్య , విద్యుత్ శాఖ ఎస్ ఈ వేణుమాధవ్, డి ఈ రాంబాబు, ఏడి రణధీర్ రెడ్డి, ఏ ఈ సాహితీ, తాసిల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, యువరాజ్, వట్టి ఇన్నారెడ్డి, నాగేశ్వరరావు, శ్రీను విద్యుత్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

### ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మే 29, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2న జరుపుకొనే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు.తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణలో భాగంగా కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, చెత్తాచెదారం లేకుండా పిచ్చి మొక్కలను తొలగించాలని, వివిధ శాఖల తరపున స్టాల్స్ లను ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ, డీపీఆర్ఓ సంయుక్తంగా కలిసి తయారు చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లను ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు. అగ్ని మాపక ఇంజన్ లను సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని, అమరవీరుల స్థూపం, స్టేజ్, పూలమొక్కల ఏర్పాటు, అలాగే వాటి అలంకరణ, తివాచీలను, బ్యారికేడ్ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అదే విధంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, అందులో భాగంగా రాజీవ్ యువ వికాసం పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, బ్యాంకు లింకేజ్ కింద అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. వాటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించాలని తెలిపారు. సన్నాహక సమావేశంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, కలెక్టరేట్ ఏవో మన్సూర్, జిల్లా విద్యా శాఖ అధికారి భోజన్న, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ వసంత, డీపీఓ స్వరూప, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీధర్ రావు, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్ హుస్సేన్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీ ఏర్పాటు



పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

కలెక్టరేట్ లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల

పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజనసభ





హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 29, మేజర్ న్యూస్ సూర్య: పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజన సభను నిర్వహించారు. సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చినప్పటి నుంచి రెండు జిల్లాల కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లగా, ప్రారంభం నుండి అంచనాకు మించి కలెక్టర్లు కోఆర్డినేట్ చేస్తున్నారని తెలిపారు. మహిళా డెయిరీ ఏర్పాటుకు కృషి చేస్తున్న రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని అన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళలు అభివృద్ధి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పరకాల మహిళ పాల డెయిరీ ని విజయవంతంగా నిర్వహిస్తూ జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు కూడా మార్గదర్శకంగా నిలవాలని తెలిపారు. మహిళలు తమను తాము నిరూపించు కోవడానికి ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించిందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని నమ్మకం పెట్టుకున్నామని అన్నారు. పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. ములుకనూర్ మాదిరిగా పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదన్నారు. తపన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ సహకారం ఉంటుందన్నారు. అధికారులు అండగా ఉంటారని, మహిళలు ధైర్యంగా ముందుకెళ్లాలన్నారు. వారం రోజుల్లో కమిటీని ఏర్పాటు కావాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విజయ వంతంగా శిక్షణను పొందాలని అన్నారు. డెయిరీ నిర్వహణలో ప్రారంభంలో కొంత కష్టం ఉంటుందని, హార్డ్ వర్క్ చేసి డెయిరీని విజయవంతంగా నిర్వహించాలన్నారు. డెయిరీనివిజయవంతంగా నిర్వహించేందుకు సమర్థవంతమైన లీడర్లను ఎన్నుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే రుణాలను డెయిరీ సంబంధిత యూనిట్లకు ఎక్కువగా వినియోగించు కోవాలని తెలిపారు. పాల ఉత్పత్తి రంగానికి అనుబంధంగా ఉన్న రంగాలను కూడా ఎంచుకోవాలన్నారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక విజన్ తో మహిళలు అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పాల డెయిరీ నిర్వహణను మహిళలు ఛాలెంజ్ గా తీసుకోవాలని అన్నారు. మహిళలు క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు మాట్లాడుతూ ఇటీవల ములుకనూరు పాల డెయిరీని సందర్శించామని, అక్కడ డెయిరీ నిర్వహణ, పాల సేకరణ, అభివృద్ధిపథంలో సాగుతున్న డెయిరీ గురించిన ఎన్నో విషయాలు తెలుసుకుని స్ఫూర్తిని పొందామని పేర్కొన్నారు. మహిళల ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా విజయపథంలో కొనసాగుతున్న ములుకనూర్ డెయిరీ మాదిరిగానే కొత్తగా ఏర్పడుతున్న పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సమితిని ముందుకు తీసుకెళ్తామని పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు పేర్కొన్నారు. పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు కు ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ అధికారులు లత, సుందర్ రావు, సంబంధిత శాఖ అధికారులతో పాటు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

### పది సప్లిమెంటరీ పరీక్షలకు

### మొత్తం 74మంది విద్యార్థుల హాజరు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మే 29, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 3 నుంచి 13 వరకు జరిగే పది సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలను ఏర్పాటు చేయగా, మొత్తం 74 మంది విద్యార్థులు పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేప ట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీ లు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపా యాలను సమకూర్చాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన రూట్ లో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని తెలిపారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల న్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు, ఔషధాలకు సరిపడా అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎవరికీ కూడా మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదన్నారు. ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష ప్రశ్న పత్రాలను, ఓఎంఆర్ షీట్ ల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని, పరీక్ష పూర్తయిన తర్వాత సంబంధిత జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ నిర్దేశిత ప్రాంతాలకు చేరవేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో డీఈఓ భోజన్న, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జీసీడీఓ గౌసియా బేగం, సంబంధిత శాఖ అధికారులు, పాల్గొన్నారు.

# నగరంపల్లి రాజమ్మ కుంట ను పరిశీలించిన ఐ బి ఈ ఈ బసవ ప్రసాద్ గౌడ్



గణపురం రూరల్ మే 29 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నగరంపల్లి శివారు రాజమ్మ కుంట పరిధిలో అక్రమంగా సింగరేణి ఓసి-3 మట్టి డంపింగ్ ను భూపాలపల్లి ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అనుమతి లేకుండా సింగరేణి అధికారులు మట్టి డంపు చేసి రాజమ్మ కుంటను ధ్వంసం చేస్తున్నారని స్థానిక రైతులతో ఈఈ చర్చించారు. చెరువు కట్టను, మత్తడి ధ్వంసం అయినట్లు గుర్తించారు. కుంట ధ్వంసంపై సింగరేణి అధికారులతో మాట్లాడే ప్రయత్నం చేయగా వారు అందుబాటులోకి రాలేదు .సింగరేణి చర్యలతో 49 ఎకరాల ఆయకట్టు నిర్వీర్యం అయ్యిందన్నారు. నీటి వనరుల ధ్వంసంపై హైకోర్టు లో కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఈ వెంట గణపురం ఏఈలు సమ్మరావు, మహేందర్, నగరంపల్లి రైతులు ఉన్నారు.





# పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలి

## మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్,మే29,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గురువారం వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ పెద్దమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, నమిలిగొండ గ్రామ ప్రజలు సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా చూడాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా





మాట్లాడుతూ ఒక పండుగ రోజు మాత్రమే కాకుండా ప్రతి రోజు గుడి బాగోగులు చూసుకోవాలని ధూప,దీప నైవేద్యాల కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,వైస్ ఛైర్మెన్ నూకల ఐలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, మాజీ ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాంచందర్,నాయకులు కుందూరు అశోక్ రెడ్డి,మోటం ప్రభాకర్,సీనియర్ నాయకురాలు పులి మల్లమ్మ,పురోహితులు పాలకుర్తి శ్రీధర్ శర్మ,పాలకుర్తి గౌతమ్ శర్మ,పాలకుర్తి కిశోర్ శర్మ,ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు కోల రాజయ్య, ఉపాధ్యక్షుడు నీల రాజయ్య,కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్ ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన క్రైమ్స్ ఏసిపి



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 29, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ విభాగం నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన సదయ్య గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషన్ మాట్లాడుతూ చోరీల నివారణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించు కోవాలని సీపీ సూచించారు

## బయ్యారంలో వికసించిన 'మే' పుష్పం



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య మే 29: మే నెలలో మాత్రమే వికసించే పుష్పం బయ్యారం మండల కేంద్రంలో కనువిందు చేస్తోంది.మండలానికి చెందిన కొండూరి రవి కుమార్ ఇంటి ఆవరణంలో ఏర్పాటు చేసిన గార్డెన్ లో మే పుష్పం వికసించింది. భారతదేశంలో ఫుట్ బాల్ లిల్లీ, బ్లడ్ లిల్లీ పేరుతో ఈ మొక్కను పిలుస్తారని కొండూరి రవి కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ లో తన అక్క వల్ల ఇంటి దగ్గర కనిపిస్తే ఆసక్తి అనిపించి అక్కడినుండి ఎనిమిది సంవత్సరాల క్రితం ఈ మొక్కను బయ్యారంలో మా ఇంటికి తెచ్చి పెంచుతున్నట్లు తెలిపారు.మే నెలలో పూసిన పుష్పాలు జూన్ వరకు ఉండి ఎండిపోతాయన్నారు.ఈ పుష్పన్ని తిలకించేందుకు చుట్టూ పక్కల వారు వచ్చి ఆసక్తి గా చూస్తున్నట్లు తెలిపారు.

# నూతన విత్తన వంగడాలపై రైతులకు అవగాహన

### వ్యవసాయంలో కృత్రిమ మెదస్సు పై వివరణ

### వ్యవసాయంలో సేంద్రియ పద్దతి మేలు

### కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు - సౌమ్య, రాజు,గణేశ్

గీసుగొండ మే 29 మేజర్ న్యూస్ (సూర్య): సేంద్రియ పద్ధతిలో పంట సాగు చేస్తే పంటతో పాటు రైతులకు మేలు జరుగుతుందని కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు తెలిపారు.గురువారం కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ సహకారం తో విక్షిత్ కృషి సంకల్ప అభియాన్ 15 రోజుల కార్యక్రమం మండలంలోని మొగిలిచర్ల,పోతురాజు పల్లి,చంద్రయ్య పల్లి, మనుగొండ,కొమ్మాల, విశ్వనాథపురం గ్రామాల్లో రైతులకు వాన కాలంలో చేపట్టదగ్గ వ్యవసాయ, అనుబంధ రంగాలలో చెయ్యవలసిన కార్యక్రమాల గురించి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ,ఇండియన్ ఇనిస్టిట్యూట్ మిల్లెట్స్ రీసెర్చ్,ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆయిల్ సీడ్ రీసెర్చ్ నుండి వచ్చిన కేంద్రీయ శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారి,వ్యవసాయ విస్తీర్ణ అధికారి, పశుసంవర్ధక అధికారి రైతులకు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు,కేంద్ర శాస్త్రవేత్తలు వ్యవసాయంలోని నూతన విత్తన వంగడాలు గురించి, వ్యవసాయ నూతన సాంకేతికతను, ఎరువులు,నీటి యాజమాన్యం గురించి వ్యవసాయంలో కృత్రిమ మెదస్సు గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారులు, అనుబంధ వ్యవసాయ అధికారులు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలైనా పిఎం కిసాన్, సాయిల్ హెల్త్ కార్డు, రైతు బీమా, పి.ఎమ్.ఎఫ్.బి.వై, ఈ నామ్ గురించి అధికారులు తెలిపారు.సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో పంటలు




పండిస్తే మేలు జరుగుతుందని,నేలలో సారం పెరుగుతుందన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ, కోళ్లపెంకం,గొర్రెల పెంపకం సమీకృత వ్యవసాయ పద్ధతులో పెంచింట్లయితే రైతులకు ఏడాది పొడవునా ఆదాయం లభిస్తుంది అని సూచించినారు.ఈ కార్యక్రమంలో చివరిగా రైతులు వాళ్ళ అభిప్రాయాలను, సలహాలను, సాంప్రదాయ పద్ధతుల గురించి తెలుసుకున్నారు.కార్యక్రమంలో కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు సౌమ్య, రాజు,గణేశ్ మరియు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త లు కన్నబాబు, రత్నకుమార్, రమేష్ , సురేష్ మరియు గీసుగొండ వ్యవసాయ అధికారి పి.హరి ప్రసాద్ బాబు,స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్,కార్యదర్శి శంకర్ రావు,ఏఈవో లు సంపత్, స్మిత,కావ్య,400 రైతులు పాల్గొన్నారు.

# చిన్నారిలను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



స్టేషన్ ఘనపూర్,మే29,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఈఆర్ఎల్ గార్డెన్స్ లో స్టేషన్ ఘనపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఆకారపు అశోక్ స్రవంతి దంపతుల కూతుర్లు సహస్ర, నిహారికల నూతనవస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమం లో బీఆర్ ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని చిన్నారిలను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారపల్లి ప్రసాద్, మండలాధ్యక్షుడు గుండె మల్లేశం,అనంతపురం కమలేష్, బీఆర్ ఎస్ నాయకులు గుర్రం ఏసుబాబు, సాయిరెడ్డి,మహేష్, చింత శ్రీనివాస్,మహిళ నాయకురాలు నాగపూరి పావని,బీఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతి నిధులు, ముఖ్యనాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల బస్తాలను
# వెంటనే మిల్లులకు తరలించాలి



## ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ

### జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

రఘునాథపల్లి, మే 29, మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోళ్ల బస్తాలను వెంటవెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. గురువారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని వెల్ది, అశ్వరావుపల్లి, జాఫర్ గూడెం, ఖిలాషాపూర్ గ్రామాల్లో, నర్మేట మండలంలోని వెల్దండ గ్రామాల పరిధిలో పీఏసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, కొనుగోళ్ల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లను సరైన విధంగా కప్పాలని, తేమ శాతం రాగానే ధాన్యం కాంటా పూర్తిచేసి బస్తాలను వెంటవెంటనే లారీలకు ఎక్కించి, రైస్ మిల్లులకు త్వరగా తరలించాలని సూచించారు. ఎటువంటి నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను సక్రమంగా నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను



ఆదేశించారు. కేంద్రంలోని రైతులతో మాట్లాడారు. తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, ఎటువంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. అదనపు కలెక్టర్ వెంట డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, తహసీల్దార్లు మోసిన్, రామానుజ చారి, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ వాల్వు ఏర్పాటు చేయాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

### మట్టేవాడ వాటర్ ట్యాంక్ వద్ద వాల్వు మరమత్తు పనుల పరిశీలన

వరంగల్ టౌన్, మే 29, మేజర్ న్యూస్ సూర్య: ప్రస్తుతం కొనసాగుతున్న వాల్వు తో పాటు ప్రత్యామ్యయ వాల్వు ఏర్పాటు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా పరిధి 24 వ డివిజన్ లోని మట్టేవాడ వాటర్ ట్యాంక్ వద్ద కొనసాగుతున్న వాల్వు మరమత్తు పనులను మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ మట్టేవాడ





వాటర్ ట్యాంక్ వద్ద వాల్వు మరమత్తు లకు గురైన ప్రతి సందర్భం లో పక్కనే ఉన్న 11, 28, 29 డివిజన్ లలో ఆవాసాలకు నీటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇందుకోసం ప్రత్యామ్యయ వాల్వు ఏర్పాటు చేయడం తో పాటు పిల్లలకు ఎలాంటి ప్రమాదం కలుగకుండా వాల్వు పైన గ్రిల్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో ఏఈ హబీబ్ మొజామిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ ,వర్క్ ఇన్స్పెక్టర్ లింగ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



### హెచ్ ఆర్ జె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# తొర్రూర్‌లో ఉచిత వైద్య శిబిరం

### ట్రస్ట్ చైర్మన్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ మే 29 మేజర్ న్యూస్ (సూర్య) : నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, హెచ్ ఆర్ జె ఆర్ ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్, అజరా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీన తొర్రురులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ట్రస్ట్ చైర్మన్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు పాల్గొని ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించడం జరుగుతుందని, ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు స్థానిక జడ్పి హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో సీనియర్ వైద్యులు వివిధ విభాగాల్లో సేవలు అందించనున్నారు. జనరల్ మెడిసిన్, షుగర్, బీపీ, ఈసీజీ, థైరాయిడ్ పరీక్షలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, పిల్లల వైద్యం, కంటి పరీక్షలు మరియు ఉచిత కళ్లద్దాల పంపిణీ, చర్మ, నరాల సంబంధిత చికిత్సలు, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కావున తొర్రూరు మండల ప్రజలందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని పరీక్షించించుకోవాలని తెలిపారు, మరిన్ని వివరాల కోసం క్రింది నంబర్లకు సంప్రదించవచ్చు అన్నారు.

# నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ గురుకులం మంజూరు చేయడం హర్షణీయం

### సీఎం,డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలభిషేకం



తొర్రూరు మే 29 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి నియోజకవర్గానికి ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని మంజూరు చేయడం హర్షినీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలను ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లా చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేద బిడ్డలకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని ప్రతి నియోజకవర్గం లో ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నియోజకవర్గ అన్ని విధాలుగా అభివద్ధి జరుగుతుందన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డి లు 18 నెలల కాలంలోనే వందల కోట్లు మంజూరు చేయించి అభివద్ధి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేకల కుమార్,చెవిటి సధాకర్,పింగిలి ఉష,బూర్గుల ప్రశాంతి, బిక్షం గౌడ్,దొంగరి శంకర్,నల్లపు రాజు, వెన్నెం సోమిరెడ్డి, సహదేవ్,ఇమ్మడి శ్రీనివాస్,రాజేష్ యాదవ్,ప్రవీణ్ యాదవ్, రమేష్ నాయక్,మహేష్ యాదవ్, బానోత్ సాగర్, గిరిధర్,వెలుగు మహేశ్వరి,తాటికాయల రాణి, అనిత,నల్ల మాస మహేష్,చిదిరాల రవి, వెంకటయ్య, అభిరామ్,రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

రఘునాథ పల్లి, మే 29, మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్ర పరిధిలో, అలాగే కంచనపల్లి గ్రామ పంచాయతీలో పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ నేపథ్యంలో ధాన్యం సంచుల్లో నింపే విధానం, వడ్ల బస్తాల తరలింపు ప్రక్రియను తనిఖీ చేశారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలన్నారు.ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను అందుబాటులో పెట్టుకొని వడ్ల సంచుల ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోళ్ల విషయంలో రైతులు అపోహలకు గురికావొద్దని, తడిసిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# పేదల పాలిట వరం సీఎం సహాయ నిధి

### గతంలో లేని విధంగా ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి

### 93 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, మే 29, మేజర్ న్యూస్ సూర్య: పేద ప్రజలకు ఆరోగ్య విషయంలో సీఎం సహాయనిధి వరం లాంటిదని, ప్రజా ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ దిశగా కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం బాలసముద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 93 మంది లబ్ధిదారులకు 37 లక్షల 43 వేల 5 వందల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే నాయిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య పరంగా అండగా నిలిచిందని తెలిపారు. స్థానికంగా ప్రతి నెల సీఎం సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అనారోగ్యంతో చికిత్స పొంది కార్యాలయం లో ఇచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలను చూడకుండా వారికి సహాయం అందిస్తున్నామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఎల్ఓసి ద్వారా కార్పొరేటర్ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు..విద్యా, వైద్యం సమాపాలుగా అందరికీ అందు



బాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 29 మేజర్ న్యూస్ సూర్య:దాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.గురువారంఅదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తన ఛాంబర్లో పౌర సరఫరాలు, డిఎం, జిల్లాలోని అన్ని బాయిల్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాల్లో నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు రవాణాను వేగవంతం చేయాలని సూచించారు. మిల్లర్లు దాన్యం దిగుమతి కొసం హమాలీలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అలాగే ధాన్యం స్వీకరించినట్లు మిల్లర్లు ఇవ్వాల్సిన అంగీకార పత్రాలను వెంటనే అందజేయాలని తెలిపారు. అధికారులు నిరంతరం మిల్లులు తనిఖీ చేస్తూ ధాన్యం మిల్లింగ్ ప్రక్రియలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారును ఆదేశించారు . ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, డిఎం రాములు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగం ఒక పుస్తకం కాదు పవిత్ర గ్రంథం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**


**జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్**

**రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర**

**పాదయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే**

**జవహర్ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపు ప్రారంభం**

**పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, మంచి నీటి బోరు మోటారును స్విచ్ఛాన్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 29 మేజర్ న్యూస్ సూర్య: రాజ్యాంగం ఒక పుస్తకం కాదు పవిత్ర  గ్రంథమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం  భూపాలపల్లి పట్టణంలోని 8, 27 వార్డులైన జవహర్ నగర్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవీధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు కాలనీ వాసులు, నాయకులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేసి, నాయకులు, ప్రజలతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. కాలనీలో యాత్ర మధ్యలో పలువురు కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని అక్కడున్న మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.జవహర్ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ప్రారంభించారు. పోచమ్మ ఆలయంలో మంచి నీటి బోరు మోటారును స్విచ్ఛాన్ చేసి ప్రారంభించారు  పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు  ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.








# భారీగా టేకు కలప పట్టివేత

## రెండు వాహనాలు స్వాధీనం

వెంకటాపురం నూగూరు, మే 29 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ పరిధి లోఆలుబాక ప్రధాన రహదారిపై అక్రమంగా టేకు దుంగలను తరలిస్తున్న రెండు వాహనాలను అటవీ అధికారు లు గురువారం వేకువజామున పట్టుకున్నారు. చత్తీస్ గఢ్ అటవీ ప్రాంతాల నుండి అక్రమంగా టేకు దుంగలను తరలిస్తున్నారనే సమాచారం మేరకు వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుద్దపల్లి వంశీకృష్ణ ఆధ్వర్యంలో సెక్షన్, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంపు సిబ్బంది సహాయంతో గాలింపు చేపట్టి, రెండు వాహనాలను ఆలుబాక వద్ద అడ్డగించారు. వాహనాల్లో మొత్తం 4.313 సి.మీ. టేకు దుంగలుఉన్నట్టు అధికారులు వెల్లడించారు. దీని విలువ సుమారుగా రూ.6.5 లక్షలు ఉంటుందని అంచనా. రెండు వాహనాలు సీజ్ చేసి, కలపను వెంకటాపురం ఫారెస్ట్ కార్యాలయానికి తరలించడం జరిగిందితదుపరి చర్యలు ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు చేపడతామని ఎఫ్.ఆర్.ఓ వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలుబాక సెక్షన్ ఆఫీసర్ చంద్ర మోహన్, ఎదిర సెక్షన్ ఆఫీసర్ జయ సింగ్, ఇతర బీట్ అధికారులు, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు





# నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే

# పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తాం

**- వర్ధన్నపేటలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల షాపులపై ఆకస్మిక తనిఖీలు**

**ఏ డి ఏ విజయ్ భాస్కర్**

వర్ధన్నపేట మే 29 మేజర్ న్యూస్ సూర్య : రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని విజయ విజయ భాస్కర్ అన్నారు. గురువారం డిస్ట్రిక్ట్ సీడ్ స్క్వాడ్, వ్యవసాయ శాఖ , పోలీస్ శాఖల సంయుక్త పర్యవేక్షణలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విత్తన, ఎరువులు, పురుగు మందుల షాపులను సందర్శించి, వాటిలో నాణ్యత ప్రమాణాలు, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా అనుమానాస్పదంగా కనిపించిన విత్తన ప్యాకెట్లను నిబంధనల ప్రకారం శాంపిల్స్ సేకరించి ప్రయోగశాలలకు పరీక్షల నిమిత్తం పంపించారు.





పరీక్షా నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకోనున్నామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏడిఏ విజయ భాస్కర్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ఫర్టిలైజర్ షాప్ యజమానులు రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులను విక్రయించినట్లు అయితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతులకు ఎరువులు విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి అని ఎవరైనా అధిక ధరలకు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవన్నారు. షాపుల యజమానులు విత్తనాలు ఎరువులు పురుగుమందులు ఏది కొనుగోలు చేసిన రైతులకు తప్పని సరిగా రసీదు అందించాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించినట్లు తెలిసిన ఫిర్యాదులు అందిన చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.అధికారులు రైతులకు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, ఎవరికైనా అనుమానాస్పద ఉత్పత్తులు కనిపించినప్పుడు వెంటనే వ్యవసాయ విభాగానికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రంజిత్, విజయ్ కుమార్, ఎస్సైలు చందర్, రాజు, విత్తన ఎరువుల షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# అదనంగా వసూలు చేస్తే చర్యలు తప్పవు



**ఈడీఎం శ్రీకాంత్**

**మీసేవ కేంద్రాల ఆకస్మిక తనిఖీ**

గణపురం/రేగొండ మే 29 మేజర్ న్యూస్ సూర్య: మీసేవ కేంద్రాల ద్వారా అందించే సేవలకు అదనంగా చార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవని ఈడీఎం శ్రీకాంత్ అన్నారు గురువారం రేగొండ, గణపురం మండలంలోని చెల్పూర్ లోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యమని తెలిపారు.మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ



సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల పౌరులకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు.

## రైతాంగనికి అండగా నిలిచిన కేంద్ర ప్రభుత్వం

**బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు**

**14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడం పట్ల హర్షం**



గణపురం రూరల్ మే 29 మేజర్ న్యూస్ సూర్య: ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు మద్దతు ధర ప్రకటించడం పట్ల గణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఇప్పటికే రైతులకు అండగా నిలిచిందని మరోసారి రైతుల కష్టాలను గుర్తిస్తూ 14 రకాల పంటలకు 2025, 26 వరకు మద్దతు ధర ప్రకటించారని అన్నారు. ప్రస్తుతం వరి పంటకు క్వింటాల్ కు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320 ఉండగా కేంద్ర ప్రభుత్వం తాజాగా రూ 69 మద్దతు ధర ప్రకటించడంతో రూ. 2389 పెంచారని నవీన్ రావు అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి అండగా నిలిచిందని ప్రస్తుతం మద్దతు ధర ప్రకటించడం వారికి ఎంతో ఉపయోగపడుతుందని నవీన్ రావ్ హర్షం వ్యక్తం చేశారు.ఙ

## క్రీడలతో మానసిక ఉల్లాసం



రాయపర్తి,మే 29(మేజర్ న్యూస్ సూర్య): క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని డివైఎస్ఓ సత్యవాణి అన్నారు. గురువారం మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో గ్రామ ఇన్చార్జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వార్షిక వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో కూడా విద్యార్థిని,విద్యార్థులు క్రీడలపై ఎంతో ఉత్సాహాన్ని చూపెడుతున్నారని అన్నారు.క్రీడలతో స్నేహ భావం పెరుగుతుందని అన్నారు.శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందని,ఈ భవిష్యత్తులో ఉపయోగపడతాయని అన్నారు.

## విద్యుదాగాథంతో ఎద్దులు, పాడి గేదె మృతి





చిట్యాల, మే 29 మేజర్ న్యూస్: మండలంలోని వరికోల్ పల్లి లో గురువారం వేర్వేరు జరిగిన విద్యుత్ తీగలు తగిలి ఎద్దులు పాడి గేదె మృతి చెందాయి. మండలంలోని గిద్దేముతారం గ్రామంలో పంచిక కొమురయ్య పాడి గేదే పశుగ్రాసం కోసం వెళ్తుండగా అక్కడే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు తగిలి పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. నైన్ పాక సబ్ స్టేషన్ వరికొల్ పల్లి ఫిడర్ సమీపంలో రాజారపు ఐలయ్య డిటీఆర్ వద్ద కుమ్మరిపల్లి గ్రామం భిక్కనూరి సుదర్శన్ కు ఉన్న ఒక్క అవు, మృతి చెందాయి. మృతి చెందిన గేదె, ఆవుల విలువ సుమారు రెండు లక్ష రూపాయల విలువ ఉంటుందని భాదిత రైతులు తెలిపారు. ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి ప్రాణాలు కోల్పోయిన ఆవులు, గేదె ల యజమానులకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

## విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల 8గేదేలు మృతి



ఇనుగుర్తి, మే 29 మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్నపుప్పారం గ్రామంలో విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కరెంట్ షాక్ తగిలి 8గేదెలు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వర్ష ప్రభావం, గాలి బీభత్సంతో తెగిపడిన విద్యుత్ వైర్లు మూడు రోజులైన మరమత్తులు చేయకపోవడం వల్ల అటువైపు మేతకు వెళ్ళిన గేదేలు విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. విద్యుత్ వైర్లు తెగిపడ్డ సమాచారాన్ని విద్యుత్ సిబ్బందికి తెలియజేసినప్పటికీ సిబ్బంది పట్టించుకోలేదని సుమారు 7 లక్షల రూపాయల నష్టం జరిగిందని,సంబందిత అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయలంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

గుండెపోటుతో  మహిళ మృతి

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్



పెద్దవంగర, మే 29, (సూర్య న్యూస్)గుండెపోటుతో మహిళ మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గురువారం మండలంలోని అవుతాపురం గ్రామంలో బొమ్మరబోయిన ఎల్లమ్మ (57) గుండెపోటుతో మరణించగా, ఆమె పార్థివదేహానికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, మనోధైర్యాన్ని ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రవి, బెల్లంకొండ సాగర్,మధు, గోపాల్,సంపత్,సందీప్, హరీష్, శివ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమాచారి తదితరులు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నిషిధర్ రెడ్డి



శాయంపేట, మే 29, మేజర్ న్యూస్ సూర్య : మండలంకేంద్రానికి చెందిన గిద్దమారి కవిత సురేష్ దంపతుల కూతురు అవంతిక సారీ ఫంక్షన్ గురువారం జరుగగా భూపాలపల్లి నియోజకవర్గ జిల్లా బిజెపి అధ్యక్షులు ఏడునూతుల నిషిదర్ రెడ్డి పాల్గొని అవంతికను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వెంట రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ రాయరాకుల మొగిలి,అసెంబ్లీ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కానుగుల నాగరాజు,మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ,నాయకులు ఉప్పు రాజు,వనం దేవరాజు, రమణారెడ్డి,విజయ్,మనోహర్ రెడ్డి,ఎర్ర రాకేష్ రెడ్డి,మహేష్, శివ, కదారి చంద్రమౌళి, బాసని నవీన్,సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గడువు ముగిసిన ఎరువులు అమ్మితే లైసెన్సులు రద్దు, ఎమ్మార్వో మహేందర్




**-నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు, ఎస్సై క్రాంతి కిరణ్,**

**-నకిలీలతో రైతులు మోసపోవద్దు, ఏవో స్వామి నాయక్,**

పెద్దవంగర, మే 29, (సూర్య న్యూస్)గడువు ముగిసిన ఎరువులను అమ్మినట్లయితే లైసెన్సులు రద్దు చేస్తామని ఎమ్మార్వో మహేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ ఎరువుల దుకాణంలో ఎమ్మార్వో మహేందర్ ఎస్సై క్రాంతి కిరణ్ లు ఏవో స్వామి నాయక్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఎం ఎమ్మార్పీ కంటే తక్కువ రేటుకు మాత్రమే అమ్మాలని ఎమ్మార్వో డీలర్లకు తెలియజేశారు.ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అమ్మితే కేసులు బుక్ చేస్తామని,కఠిన చర్యలు తప్పవని  డీలర్లకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలను ఎరువులను కొని మోసపోవద్దని తెలియజేశారు. నాణ్యమైన ఎరువులు విత్తనాలను మాత్రమే అమ్మాలని డీలర్లకు సూచించారు. డీలర్ల లైసెన్సులు రిజిస్టర్లను విత్తనాల స్టాకు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం**

**కామన్ స్కూల్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి,**

పెద్దవంగరబీ మే 29 సూర్యా న్యూస్)కామన్ స్కూల్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి పెండ్లి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దవంగర మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవనం నందు టి పి టి ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల టి పి టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి వల్లాల శ్రీనివాస్ తో కలిసి జిల్లా కార్యదర్శి పెండ్లి రవీందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని మొత్తం ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని, ఆర్థికంగా ఉన్న వారి పిల్లలను పేదవాడి పిల్లలను ఒకే పాఠశాలలో చదివే విధంగా కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉద్యమాలకు తల్లి లాంటిదని, ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, మన భవిష్యత్తు ప్రభుత్వ విద్యా రంగం పైనే ఆధారపడి ఉంది కాబట్టి, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం ఐక్య ఉద్యమాలు చేయడానికి వెనకాడబోమని అన్నారు. 2023 నుండి రావలసిన పిఆర్సిని వెంటనే అమలు చేసి, ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఐదు డిఏలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ఎంఈఓ, జిల్లా ఉప విద్యాధికారి, జిల్లా విద్యాధికారి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల కమిటీ సభ్యులు దేవేందర్, లక్ష్మణ్, మురళి, యుగంధర్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# తహశీల్దార్ వివేక్ ను కలిసిన తెలంగాణ శ్రీనివాస్ నాయక్



కేసముద్రం, మే 29: కేసముద్రం మండల తహసీల్దారుగా ఇటీవల బాధ్యతల స్వీకరించిన తహసీల్దార్ వివేక్ ను గురువారం తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. తహశీల్దార్ మండలంలోని రైతుల సమస్యలతో పాటు కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలు పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ యువ నాయకులు మహమ్మద్ ఇమామ్ అలీ, బీసీ నాయకులు శీలం భీష్మ తదితరులు పాల్గొన్నారు.

# సురేఖ మండల సమాఖ్య అధ్యక్షురాలిగా సుమలత



శాయంపేట, మే 29, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని సురేఖ మండల సమైక్య నూతన కమిటీని ఎన్నికల అడ్వైజర్లుగా ఎన్ ప్రవళిక, ఈ కవిత లు వ్యవహరించి ఓటింగ్ ద్వారా గురువారం ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షురాలిగా మండలంలోని గ్రామానికి చెందిన గడిపే సుమలత వెనుకబడ్డారు. కార్యదర్శిగా పెద్దకోడెపాక గ్రామానికి చెందిన అమ్మ వసంత, కోశాధికారిగా మండల కేంద్రానికి చెందిన దాసరి కల్పన ను ఈసీ మెంబర్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ ఎం శ్రీధర్ రెడ్డి, సీసీలు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పదవీ విరమణ గావించిన్ని సత్కరించారు.ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్,విత్తన షాపులపై టాస్క్ ఫోర్స్ తనిఖీలు.







బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య మే 29.బయ్యారం మండలంలో సొసైటీ, మదీనా ట్రేడర్లను టాస్క్ ఫోర్స్ టీమ్ తనిఖీలు చేశారు.టాస్క్ ఫోర్స్ టీమ్ లో తహసీల్దార్ నాగరాజు, ఎస్ఐ బయ్యారం కే.తిరుపతి, ట్రైనీ ఎస్ఐ బి.మౌనిక, మండల వ్యవసాయ అధికారీ బి. రాంజీ నాయక్ పాల్గొన్నారు. ఈ తనిఖీలలో బాగంగా ఇన్వాయిస్ బుక్స్, పీసీలు, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్స్ వెరిఫై చెశారు.ఎ డీలర్ ఐన నకిలీ విత్తనాలు అమ్మినట్టు ఐతే సీడ్ యాక్ట్ ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.విత్తన షాపులలో లూజ్ విత్తనాలు అమ్మకూడదు. అనుమతి లేని విత్తనాలు రైతులకు అమ్మకూడదు.రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకొని వాటిని భద్రపరుచుకోగలరు.బ్లాక్ బోర్డ్,స్టాక్ బోర్డ్స్ డీలర్లు రోజువారివిధిగా రిజిస్టర్స్ నమోదు చెయ్యాలని ఏఓ రాంజీ అన్నారు.

# విద్యారంగానికి మాటలు కాదు బడ్జెట్ కావాలి.



### టిపిటిఎఫ్ జిల్లాఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య.

కొత్తగూడ మే 29 (మేజర్ న్యూస్ (సూర్య) విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దుతామని నోటిమాటలు తప్ప ఆచరణ ఉండటం లేదని, ఇస్తున్న హామీల అమలుకు అవసరమైన నిధులు కేటాయించడంలో మాత్రం వెనకడుగు వేస్తున్నారని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య అన్నారు.ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవం కొత్తగూడ, గంగారం మండలాల బాధ్యులు తీగల రమేష్, మేడ నరసింహారావు, అయిలబోయున శ్రీకళ గారాల ఆధ్వర్యంలో కొత్తగూడ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ వద్ద టీపీటీఎఫ్ జెండాను ఎగురవేశారు,అనంతరం సాంబయ్య మాట్లాడుతూ విద్యారంగానికి 15% బడ్జెట్ కేటాయిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి అందులో సగం మాత్రమే ఇస్తున్నారని మాటకు, చేతులకు పొంతన ఉండడం లేదన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా కొత్తరకం పాఠశాలను నెలకొల్పి అప్పటికే ఉన్న పాఠశాలను బలి పెడుతున్నారని అన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న సమీకృత గురుకులాలు, యంగ్ ఇండియా స్కూల్లకు పిల్లలను ఎక్కడినుండి తెస్తారని ప్రశ్నించారు. గ్రామాలలో ఉన్న బడులలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా పట్టణ ప్రాంతాలలో ఆకాశ హార్మాలు నిర్మిస్తే అందరికీ విద్య అనే ప్రాథమిక హక్కు కు తూట్లు పొడిచినట్లేనని అన్నారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించి టీచర్ల ఏకాగ్రత ,శ్రద్ధ పిల్లల మీద మాత్రమే పెట్టే ప్రశాంత వాతావరణం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. సమస్యల పరిష్కారం కోసం అడిగితే ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేయడం సరికాదనిఅన్నారు.బడిబాటను మొక్కుబడిగా కాకుండా ప్రజా ప్రతినిధులు అధికారుల భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులుయాదగిరి,రవి,భరత్సూర్యనారాయణ ,రమేష్, సాంబయ్య ,ప్రశాంత్ పాల్గొన్నారు.

# నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ వరంగల్ లో న్యూ ఫ్యూయల్స్ అడ్వాన్స్ మెంట్స్ వర్క్ షాప్



కాజీపేట మే 29 మేజర్ న్యూస్ (సూర్య) విషయం: ప్రొ. కె. మధు మూర్తి యొక్క పదవీ విరమణ సందర్భంగా "కొత్త ఇంధనాలు మరియు దహన అభివృద్ధి"పై రెండు రోజుల వర్క్షాప్. డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్.ఐ.టి) వరంగల్లోని హొమిభాభా హాల్లో "కొత్త ఇంధనాలు మరియు దహన పురోగతి"పై రెండు రోజుల వర్క్షాప్ను నిర్వహిస్తోంది. ప్రొఫెసర్ కె. మధు మూర్తి పదవీ విరమణ సందర్భంగా ఆయన 38 ఏళ్లుగా ఇన్స్టిట్యూట్కు చేసిన ఆదర్శప్రాయమైన సేవలను స్మరించుకుంటూ ఈ వర్క్షాప్ నిర్వహిస్తున్నారు. ప్రొఫెసర్ కె. మధు మూర్తి తన విశిష్ట కెరీర్లో విద్యావేత్తలు, పరిశోధనలు మరియు పరిపాలనలో గణనీయమైన కృషి చేశారు. విద్యా రంగానికి ఆయన అందించిన నాయకత్వాన్ని, సేవలను గుర్తించి ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్గా నియమితులయ్యారు. ప్రొఫెసర్ ఎ.వేణు వినోద్, ప్రొఫెసర్ కె.మధు మూర్తి, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వై.రవికుమార్ సమక్షంలో ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యధర్ సుబుధి ఈ వర్క్షాప్ను లాంఛనంగా ప్రారంభించారు. తన ప్రసంగంలో, ప్రొ. సుబుధి క్లీన్ అండ్ ఎఫెక్టివ్ ఎనర్జీ సిస్టమ్స్ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, స్థిరమైన మరియు తక్కువ-కార్బన్ భవిష్యత్తును సాధించడానికి కొత్త ఇంధనాల అభివృద్ధి మరియు దహన సాంకేతికతలో పురోగతులు చాలా కీలకమని పేర్కొంది. ప్రొఫెసర్ కె. మధు మూర్తి పదవీ విరమణ సందర్భంగా ఈ వర్క్షాప్ను ఏర్పాటు చేసినందుకు ఆయన డిపార్ట్మెంట్ని అభినందించారు, ఇన్స్టిట్యూట్కి ఆయన చేసిన కృషి నిజంగా అభినందనీయం మరియు ప్రత్యేక గుర్తింపుకు అర్హమైనది. ఈ కార్యక్రమంలో పరిశ్రమకు చెందిన నిపుణులతో పాటు వివిధ ఇంజనీరింగ్ ఇన్స్టిట్యూట్ల నుండి 100 మందికి పైగా అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండు రోజుల పాటు, దహన శాస్త్రం మరియు ప్రత్యామ్నాయ ఇంధనాలలో ప్రఖ్యాత నిపుణులు సాంకేతిక ఉపన్యాసాలు అందిస్తారు, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ రంగంలో జ్ఞానాన్ని పంచుకోవడానికి మరియు సహకారానికి వేదికను అందిస్తారు.

## రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో తగు జాగ్రత్తలు వహించాలి

### మండల వ్యవసాయ అధికారి మొహమ్మద్ అబ్దుల్ మాలిక్



గూడూరుమే 29 మేజర్ న్యూస్ (సూర్య): రైతులు విత్తనాలు కొనుగోలు చేసేప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి మొహమ్మద్ అబ్దుల్ మాలిక్ అన్నారు గురువారం రోజున విలేకరులతో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు విత్తనాలు లైసెన్స్ ఉన్న షాపు యజమాని వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లు తప్పనిసరిగా తీసుకొని భద్రపరచాలని స్థానిక పరిస్థితులకు అనుకూలమైన మంచి దిగుబడి నిచ్చే విత్తనాలను కొనుగోలు చేయాలని లైసెన్సు లేని వ్యాపారుల వద్ద విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనవద్దని బీటీ పత్తి విత్తనాల విషయంలో రైతుల అప్రమత్తంగా ఉండాలని రైతులు గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే అధికృత డీలర్ల వద్ద నుండి బిల్ తీసుకొని మాత్రమే కొనుగోలు చేయాలని మండల రైతులకు ఆయన సూచించారు.

## తెలంగాణ సీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి..



కేసముద్రం, మే 29:తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె రామకృష్ణారావును నారాయణపురం గ్రామ మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి నాయక్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో మండలాల విలీనంలో భాగంగా నారాయణపురం గ్రామాన్ని నెల్లికుదురు మండలం నుండి కేసముద్రం మండలంలో విలీనం చేయడం జరిగిందని, అనంతరం మా గ్రామ రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని గత ఎనిమిది సంవత్సరాల నుండి గ్రామ రైతులకు రైతుబంధు రైతు భీమా పంట రుణాలు లేక తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, మా గ్రామంలోని 43 సర్వే నెంబర్లలో 1827 ఎకరాలకు గాను ఇటీవల రెవెన్యూ అధికారులు సర్వే చేశారని 1633 ఎకరాలు రైతులు ఖాస్తులో ఉన్నారని మిగతా 194 ఎకరాలు ప్రభుత్వ పాఠశాలలు చెరువులు రోడ్లు ఉన్నవని, ఎంజాయ్మెంట్ నివేదిక ప్రకారము జూన్ 2 నుండి ప్రారంభం కానున్న భూభారతి నూతన చట్టంలో మా గ్రామ రైతులకు ప్రత్యేక అవకాశం కల్పించి నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు .ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర సీఎస్ సానుకూలంగా స్పందించినట్లు రవి తెలిపారు.

# ధాన్యం రైతులను దోచుకుంటున్న వ్యాపారులు



### బస్తాకు రెండు కిలోల తరుగు తీస్తున్న వైనం... తరుగు పేర 932 బస్తాలకు 18 క్వింటాళ్ల 64 కిలోల కటింగ్..? నిరసన చేపట్టిన రైతులు...

కేసముద్రం, మే 29: రేయనక,పగలనక శ్రమించి, వడ్డీ వ్యాపారుల నుండి అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టి పండించిన పంటను విక్రయానికి తెస్తే తరుగు పేరుతో వ్యాపారులు రైతులను దోచుకుంటున్నారు.ఒక బస్తా వరి ధాన్యం కు రెండు కిలోల చొప్పున తరుగు తీస్తూ వ్యాపారులు అన్నదాతను దోచుకునేందుకు ప్రయత్నించగా బాధిత రైతులు నిరసన వ్యక్తం చేసిన సంఘటన కేసముద్రం మున్సిపల్ పరిధిలోని కేసముద్రం విలేజ్ లోని ఓ మిల్లులో గురువారం చోటుచేసుకుంది. పెద్ద వంగర మండలం, గుండ్లకుంట గ్రామం, రామోజీ తండాకు చెందిన బాధిత రైతులు జాటోత్ బాలాజీ, జాటోత్ నీలమ్మ, లకావత్ సోమ్లా తెలిపిన వివరాల ప్రకారం... తమతోపాటు అనూష,నగేష్ లు కలిసి గుండ్లకుంట గ్రామంలోని కావ్యశ్రీ పోచంపల్లి ఐకెపి సెంటర్ లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఒక్కొక్క బస్తా 40 కిలోల తూకంతో కూడిన 932 బస్తాల ధాన్యాన్ని విక్రయించినట్లు తెలిపారు. ఈనెల 24వ తేదీన శనివారం ట్రక్ షీట్ తీసుకొని 932 వరి ధాన్యం బస్తాలను లారీలో కేసముద్రం విలేజ్ లోని ఓం సాయి మిల్లుకు తరలించగా, మిల్లులో ధాన్యం బస్తాలు వేయడానికి స్థలం లేదనే సాకుతో అదే గ్రామానికి చెందిన బ్లాక్ లీస్ట్ లో ఉన్న మారుతి మిల్లులో దిగుమతి చేశారు. మిల్లులో దిగుమతి చేసినప్పటినుండి సదరు మిల్లు యజమాని ధాన్యం బస్తాలు తడిచాయని,40 కిలోల ధాన్యం బస్తా ఒక్కంటికి 2 కిలోల చొప్పున తరుగు తీస్తామని, మొత్తం 932 బస్తాలకు 18 క్వింటాళ్ల 64 కిలోల తరుగు తీస్తానని, అలా అయితేనే రసీదు ఇస్తానని చెప్పినట్లు ఆరోపించారు.తమ ధాన్యం బస్తాలు బాగానే ఉన్నాయని, తరుగు తీయటమేంటని సదరు మిల్లు యజమానిని ప్రశ్నించామని, విషయాన్ని సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు.దీంతో దిక్కులేని పరిస్థితిలో తాము మిల్లు వద్ద ఆందోళన చేసినట్లు బాధిత రైతులు తెలిపారు. కాగా సంబంధిత అధికారులు స్పందించి బాధిత రైతులకు న్యాయం చేస్తారా..? లేదా..? వేచి చూడాల్సిందే మరీ.

# యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలి




### భూక్య వెంకటేష్

### గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యువజన కాంగ్రెస్ కమిటీల ను నియామకం చేపట్టాలి...

### ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి....

### అజ్మీర సురేష్ నాయక్

మహబూబాబాద్ మే 29 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని గురువారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి.జిల్లా ఇన్చార్జి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో యువజన కాంగ్రెస్ బలోపేతం చేయాలని, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం చేపట్టాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకుడు పని చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు ఎక్కువ స్థానాలు కేటాయించాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. డిసిసి అధ్యక్షులు భరత్ చంద్రరెడ్డి పాల్గొని మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ను జిల్లాలో తిరుగులేని శక్తిగా తయారు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. అనంతరం మహబూబాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూలు మంజూరు చేసినందుకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులకు జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు గార్లపాటి సాయి తేజ, డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు చాగంటి సందీప్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, విజయ్, బుడిగ వెంకటేశ్వర్లు, అల్లం గణేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఉబ్బేపల్లి శ్రావణ్, వెలుగుల భాస్కర్ యాదవ్, అభి చౌదరి, కొట్టం రాము, కొట్టం చరణ్, ఆవుల సురేష్ యాదవ్ రాజేష్, మహబూబాబాద్ జిల్లా మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు యువత పాల్గొన్నారు.

## రజితోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ..



కేసముద్రం,మే 29:తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబరాలు సందర్భంగా ఈనెల 31 జలవిహార్ లో జరిగే సభకు కేసముద్రం మండలంలోని జర్నలిస్టులు భారీ ఎత్తున తరలిరావాలని కేసముద్రం మండల టీయూడబ్ల్యూహెచ్ 143 అధ్యక్షులు ఎసల్ల సత్యనారాయణ (వార్త దినపత్రిక )కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న టీజేఎఫ్ ను బలోపేతం చేయడం కోసం ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని ఆయన కోరారు.అల్లం నారాయణ నాయకత్వం లో జరుగుతున్న ఈ సభకు భారీగా కదిలి రావాలని సత్య నారాయణ కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గాజుల రవి (న్యూస్ తెలంగాణ), ప్రధాన కార్యదర్శి కూన శ్రీనివాస్ ( నంది దినపత్రిక ),కోశాధికారి పందుల రవిచంద్ర( అక్షర దర్బార్),కార్యవర్గ సభ్యులు వేల్పుల రేవంత్( దిశ దినపత్రిక), వంశీకృష్ణ (మన ప్రగతి ),కాశీనాథ్ (వాస్తవం దినపత్రిక), జగన్ (ప్రజాతంత్ర ), దామోదర్ ఎలక్ట్రాన్ మీడియా మహబూబాద్ న్యూస్ పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



హనుమకొండ, మే29, మేజర్ న్యూస్ సూర్య,రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తున్నందున వెంటనే స్థానిక సంస్థలలో బీసీలకు42శాతం రిజర్వేషన్లు పెంచేందుకు చర్యలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ చివరన లేదా జూలై మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉన్నట్టు , ముందుగా ఎంపీటీసీ జెడ్పీటీసీ ఆ తర్వాత సర్పంచ్ అనంతరం మున్సిపాలిటీ ఎన్నికలు ఆగస్టు 15 లోపు పూర్తి చేసే విధంగా ఎన్నికలు జరిపేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉభయ సభలలో బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదించి కేంద్రానికి పంపిస్తేనే సరిపోయిందా? బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలయ్యేలా అందుకు అనుగుణంగా యుద్ధ ప్రాతిపదిక తగిన చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఇప్పటికే చాలా ఆలస్యం అయినందున ఇక ఎంత మాత్రం వాయిదా వేయకుండా బీసీ రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు

**సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి...**

గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన సర్పంచులు చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా గత ప్రభుత్వం వారిని ఇబ్బందుల పాలుచేసిందన్నారు. బిల్లులు రాక అప్పుల పాలై ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి బాధలు వర్ణణాతీతమన్నారు. సుమారు2000 కోట్లకు పైగాఉన్నపెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గుడిసె వాసులకు ఇంటి స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి




### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి

హనుమకొండ, మే 29, మేజర్ న్యూస్ సూర్య,నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి అన్నారు.

గురువారం హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెల కేంద్రం వద్ద గుడిసె వాసుల సమావేశం సిపిఐ హనుమకొండ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి హాజరై మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇంటి స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని సదానందం, నాయకులు పోనుగోటి రాంగోపాల్ చారీ, కట్కూరి కృష్ణ, హరిక్రిష్ణ, మాలోత్ మంగ, నరేందర్, గుంటి రజిత, రానా, దామోదర్ గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరించిన రజాకార్ సినిమాకు ఉత్తమ అవార్డు




### కాంగ్రెస్ పార్టీ ఆనాడు పటేల్ సైన్యాలతో దాడులు చేయించింది

### నేడు అమరవీరులను అవమాన పరుస్తూ అవార్డులు ఇచ్చింది కాంగ్రెస్

దేవరుప్పుల మే 29 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను అవమానపరుస్తూ రజాకార్ సినిమాకు ఉత్తమ అవార్డు ఇవ్వడం సిగ్గు చేటైన చర్యని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. దేవరుప్పుల మండల కేంద్రంలో గత మూడు రోజుల నుండి సీపీఎం జనగామ-హైదరాబాద్ సౌత్ జిల్లాల కార్యకర్తలకు నాయకత్వ స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి వ్యవహరించగా ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, సాగిందని భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా జమీందారు వ్యవస్థ వ్యతిరేకంగా జాగిర్దారి వ్యవస్థకు వ్యతిరేకంగా భూమి పంచాలి కూలి పెంచాలని నినాదంతో బాంచన్ కాల్మొక్త అనే బానిస బతుకులు పోవాలని సాగిన పోరాటాన్ని హిందువులకు ముస్లింలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంగా వక్రీకరిస్తూ తీసిన రజాకార్ సినిమాకి ఉత్తమ సినిమా అవార్డు రావడం సిగ్గుచేటు అని అన్నారు. అలాగే మూఢనమ్మకాలను అశాస్త్రీయ భావజాలాన్ని పెంపొందిస్తూ వచ్చిన కల్కి సినిమాకి కూడా ఉత్తమ సినిమా అవార్డు రావడం భారత సమాజాన్ని మూడ విశ్వాసాలవైపు తీసుకెళ్లడమే అన్నారు. ఆనాడు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం నాయకత్వంలో 10 లక్షల ఎకరాల భూములను పంచిపెట్టిన చరిత్ర ఎర్రజెండా పార్టీకి దక్కిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ పటేల్ సైన్యాలతో గ్రామాలపై పడి ప్రజలపై దాడి చేసి చంపించారని నేడు అదే తీరుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ మూడ విశ్వాసాలను పెంచే విధంగా తీసిన సినిమాలకు ఉత్తమ సినిమా అవార్డులు ఇవ్వడం అమరవీరులను అవమానపరచడమే అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న నీటికి రైతాంగానికి రైతు భరోసా పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై ఉన్న రైతంగానికి రుణాలు అందించడంలో నాణ్యమైన విత్తనాలు ఎరువులను అందుబాటులో ఉంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. గత మూడు రోజుల కాలంగా సిపిఎం నాయకత్వ శిక్షణ తరగతుల్లో స్థానిక సమస్యలపై పోరాటాలు నిర్వహించడానికి కర్తవ్యాలను రూపకల్పన చేసుకున్నారన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు సింగారపు రమేష్ సౌత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేశ్వర్ ఇర్రి అహల్య రాపర్తి సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జోగు ప్రకాష్ సుంచు విజేందర్ బెల్లంకొండ వెంకటేష్ పొత్కనూరి ఉపేందర్ భూక్య చందు నాయక్ బోడ నరేందర్ చిట్యాల సోమన్న బిట్ల గణేష్ మండల కార్యదర్శిలు ఇంటి వెంకట్ రెడ్డి గంగపురం మహేందర్ సారయ్య సుమ ఉప్పలయ్య మదార్ సౌందర్య భవాని తదితరులు పాల్గొన్నారు.

# పొట్టేల్" సినిమాకు గద్దర్ ఫిల్మ్ అవార్డు రావడం పట్ల హర్షం



భీమదేవరపల్లి, మే 29(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల ఎంపికలో పొట్టేల్ సినిమాకు ఉత్తమ రెండో చిత్రం అవార్డు లభించింది. ఈ సందర్భంగా పొట్టేల్ చిత్రంలో నటించిన కనకం వెంకట్ గురువారం మండలంలోని ముల్కనూరులో మీడియాతో మాట్లాడారు. గద్దర్ ఫిల్మ్ అవార్డుకు పొట్టేల్ చిత్రాన్ని ఎంపిక చేయడం హర్షణీయమన్నారు. చిత్ర దర్శకుడు మోత్కూరి సాహిత్ గ్రామీణ కథ అంశంతో పొట్టేల్ చిత్రాన్ని తెరకెక్కించిన విధానమే అవార్డు తెచ్చిపెట్టిందని పేర్కొన్నారు. చిత్రంలో అజయ్ నటనను అద్భుతంగా పండించారని, ప్రతి పాత్రను చిత్ర దర్శకుడు అద్భుతంగా మలిచాడని అన్నారు. ఈ చిత్రంలో నటించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. గ్రామీణ చిత్రాలను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. చిత్రంలో నటించిన నటీనటులందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికే మండల అధ్యక్ష పదవి ఇవ్వాలి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు గట్టు ప్రభాకర్



భీమదేవరపల్లి, మే 29(మేజర్ న్యూస్ సూర్య):కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కార్యక్రమాలు చేసి పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాయకులకే మండల అధ్యక్ష పదవి కేటాయించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు గట్టు ప్రభాకర్ అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూరులో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ మండల, గ్రామ శాఖ అధ్యక్ష పదవులు పార్టీ తరఫున ప్రజల్లో ఉండి పోరాటాలు చేసిన వారికే ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో జడ్పిటిసి, ఎంపీటీసీలకు పోటీ చేసి ఓడిపోయిన పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించాలన్నారు. కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ గతంలో మండల పార్టీ అధ్యక్షులుగా ప్రజలతో మమేకమై మంచి పేరు సాధించారని గుర్తు చేశారు. పార్టీ తరఫున జడ్పిటిసి స్థానానికి పోటీ చేసి అప్పటి టిఆర్ఎస్ అధికారంలో ఉండటంతో ఓడిపోయినా, పార్టీని ముందుకు నడిపారని అన్నారు. యువత, యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ మండల శాఖను మరింత బలోపేతం చేసేందుకు ప్రకాష్ కు మద్దతుగా నిలుస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ శాఖ అధ్యక్ష పదవుల కోసం స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధ్యక్ష పదవి కట్టబెట్టాలని విజ్ఞప్తి చేశారు.

# మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి





## మండల స్పెషల్ ఆఫీసర్ రాణా ప్రతాప్ సింగ్

తరిగొప్పుల మే 29 మేజర్ న్యూస్ సూర్య  మండలంలోని ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పనిచేసి తరిగొప్పుల మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని తరిగొప్పుల మండల స్పెషల్ ఆఫీసర్ రాణా ప్రతాప్ సింగ్ అన్నారు మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడుతూ తరిగొప్పుల మండలాన్ని జిల్లాలో ముందు వరుసలో ఉంచాలని వారు  తెలిపారు అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పురోగతి భూభారతివి అవగాహన సదస్సు వ్యవసాయ సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్ వర్షాకాలంలో సీజన్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారులకు తెలిపారు ఆరోగ్యశాఖ హెల్త్ క్యాంపు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచిస్తూ రాజీవ్ యువకి వికాస కార్యక్రమం సమీక్ష నిర్వహిస్తూ అర్హులైన జాబితా తలలోనే సమీక్షిస్తారని వార్తలు తెలిపారు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న మూడు నెలల సన్నబియ్యం ప్రణాళిక పై జూన్ జూలై ఆగస్టు నెలలో బియ్యం అందరికీ అందుతాయని ఇట్టి కార్యక్రమాన్ని తరిగొప్పుల మండలంలోని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి ఎంపీ ఓ మాలతి ఇన్చార్జి తహసిల్దార్ రామారావు ఏఎస్ఐ రాజయ్య ఏఎన్ఎం రమాదేవి వ్యవసాయ శాఖ ఏవో మనోహర్ ఆరోగ్యశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి



## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు

దేవరుప్పుల మే 29 మేజర్ న్యూస్ (సూర్య):పేద ప్రజలకు ఆరోగ్య విషయంలో సీఎం సహాయనిధి వరం లాంటిదని, ప్రజా ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ దిశగా కృషి చేస్తుందని కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు అన్నారు. గురువారం రోజున ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు రెడ్డిరాజుల రామతార భర్త రమేష్ లకు సీఎం సహాయనిధి నుండి విడుదలైన రూ. 21 వేల విలువైన చెక్కును అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య పరంగా అండగా నిలిచిందని, స్థానికంగా ప్రతి నెల సీఎం సహాయనిధి  చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో చికిత్స పొందిన ప్రతి ఒక్కరికి పార్టీలను చూడకుండా వారికి సహాయం అందిస్తున్నామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఎల్ఓసి ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు పులిగిళ్ళ వెంకన్న యాదవ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి ఈదునూరి రాజురెడ్డి రెడ్డిరాజుల రమేష్ బోనగిరి యాకస్వామి నడిదే చల్మారెడ్డి గోలి కృష్ణారెడ్డి బుర్ర ప్రభాకర్ రేగటి సోమన్న లోడంగి అశోక్ యాదవ్ ఆకుల సంతోష్ జక్కుల గంగరాజు కరుపోతుల విజయ్ నీలారపు మహేష్ నాతి పూర్ణచందర్ కావటి రమేష్ శివరాత్రి వెంకటేష్ స్వామి తదితర పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జల్సాలకు బానిసై దొంగతనాలకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్






**గుట్టు చప్పుడు కాకుండా చోరీ..**
**రట్టు చేసిన పోలీసులు**
**- రెండు కిలోల వెండి ఆభరణాలు, 8.5 గ్రాముల బంగారం స్వాధీనం**
**- నిందితుడి అరెస్ట్**

- ఆత్మకూరు మే 29, మేజర్ న్యూస్ (సూర్య): ఇంటికి తాళాలు వేసి వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్న ఇండ్లకు గుట్టుచప్పుడు కాకుండా.. చోరీలు చేసి జల్సాలు చేస్తున్న నిందితుని అరెస్టు చేసిన పోలీసులు. గురువారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పరకాల ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ పెద్దాపూర్ గ్రామంలో చీకటి పద్మ ఇంట్లో రాత్రి సమయంలో రెండు కిలోల వెండి ఆభరణాలు, 8 .5 గ్రాముల బంగారంను గుట్టుచప్పుడు కాకుండా చోరీకి పాల్పడ్డాడు. ఈనెల 25న బాధితులు ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్ టీం డాగ్స్ స్క్వాడ్స్ తో సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్లూస్ కలెక్ట్ చేసుకుని దర్యాప్తు అధికారికి ఇవ్వగా దర్యాప్తు అధికారి 2 టీం లను నియమించి నేరం జరిగిన రోజు నుండి అధునాతనమైన టెక్నాలజీ ఉపయోగించి అలాగే పాత నేరస్తులను విచారించడంతో గుట్టు రట్టయింది. పెద్దాపూర్ గ్రామానికి చెందిన నాగనబోయిన శివరాజ్ అనే యువకుడు అర్ధరాత్రి ఇంట్లో తలుపులు తీసి బీరువాలోని ఐదు గ్రాముల కమ్మలు, 2.5 గ్రాముల మాటీలు, ఒక గ్రాము రింగు, 50 తులాల వెండి కడియాలు, మరో 50 తులాల జత కాళ్ల కడియాలు, 30 తులాల శాలాను కడాలు, 20 తులాల కాళ్ల పట్టీలు, 10 తులాల వెండి గొలుసు 30 తులాల వెండి వస్తువులు మొత్తం రెండు కేజీల పైచిలుకు వెండి ఆభరణాలను స్వాధీనము చేసుకొని నిందితున్ని అరెస్టు చేసినట్లు పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు నేరస్థుడు గతంలో కూడా పలు నేరాల కు పాల్పడ్డట్లు తెలిపారు దొంగతనం చేదించడంలో కీలక పాత్ర పోషించిన హెడ్ కానిస్టేబుల్స్ కుమారస్వామి, కే శ్రీనివాస్, కానిస్టేబుల్స్ లను పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఆత్మకూర్ సిఐ సంతోష్ అభినందించారు

## యోగాతో ఆరోగ్యవంతమైన జీవితం



భీమదేవరపల్లి, మే 29(మేజర్ న్యూస్ సూర్య):యోగాతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని హెూమియో వైద్యాధికారిణి డా. సరిత అన్నారు. గురువారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముల్కనూరులో అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలని సూచించారు. ఆరోగ్య సంరక్షణలో యోగ ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెూమియో సిబ్బంది సురేష్, మహేష్, శ్రీనివాస్, రవళి, ఆశా కార్యకర్తలు పుతిలి, అలేఖ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుల పంటల కనీస మద్దతు ధర పెంపు పై హర్షం వ్యక్తం చేసిన రైతులు, భాజపా శ్రేణులు



పాలకుర్తి మే 29 మేజర్ న్యూస్ (సూర్య)రైతులు పండించిన పంటల కనీస మద్దతు ధరను పెంపు పై భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షత వహించగా, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ హాజరై మాట్లాడుతూ రైతును రాజుగా చేయాలన్నదే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం అని దానిలో భాగంగానే రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధరను వరికి 69 రూపాయలు ,మక్కలకు 175, పత్తికి 589, కందులు 450 రూపాయలు, శనగ 480 రూపాయలు, నువ్వులు 579 రూపాయలు, మినుములు 450 రూపాయలు ఈ విధంగా ప్రతీ పంటకు మద్దతు ధర పెంచి ఉత్తర్వులు జారీ చేసిన నరేంద్ర మోడీ గారికి భారత దేశ రైతులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని, రైతు బాంధవుడు నరేంద్ర మోడీ గారు అని,రైతుల సంక్షేమమే లక్ష్యంగా దేశంలో అనేక రైతు చట్టాలను తీసుకువస్తే వాటిపై ప్రతిపక్షాలు కుట్ర చేయడం సరికాదని ఆ చట్టాలు కనుక అమలులోకి వస్తే రైతులకు మరింత మేలు జరుగుతుందని, ఈ మద్దతు ధర పెంపుతో కనీసం ఒక ఎకరాకు అదనంగా 20నుంచి 25 వేల రూపాయల అదనపు ఆదాయం ఏర్పడుతుందని ,ఈ మద్దతు ధరల పట్ల రైతులు కూడా హర్షాభిరేఖలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి ,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్ , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఐర్నేని రామారావు,మండల ప్రధాన కార్యదర్శిలు వేల్పుల దేవరాజు ,పెనుగొండ సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు ఓబిసి మోర్చా మండలాధ్యక్షులు మామిండ్ల వెంకన్న, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు రవికుమార్, బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్ నాయకులు బెల్లి సతీష్, బొడిగా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం



పాలకుర్తి మే 29 మేజర్ న్యూస్ (సూర్య)శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని "ఆరుద్రోత్సవం" కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణలహొమధ్య మహా వైభవోపేతంగా జరిగింది. గురువారం రాత్రి 9 గంటల వరకు వైభవంగా నిర్వహించారు. పంచ హారతులు కుంభహారతి నక్షత్ర హారతి నాగ హారతి ఈ విధంగా విశేష హారతులతో గర్భాలయ దీపోత్సవంలో నిర్వహించారు. ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ,దేవగిరి అనిల్ కుమార్,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న ఆర్మీ సోల్జర్ అజహర్ కు సత్కారం.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, మే 29. భారతసైన్యంలో పనిచేస్తూ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న వీరజవాన్, మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలకేంద్రానికి చెందిన అజహర్ ను టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కుటుంబసభ్యులు కురవిలోని భాస్కరనిలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశరక్షణ కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి విధులు నిర్వహించే సైనికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఆపరేషన్ సింధూర్ వంటి మహోన్నత కార్యక్రమంలో పాల్గొన్న అజహర్ మన మహబూబాబాద్ జిల్లావాసి కావడం జిల్లా ప్రజలందరికి గర్వకారణమని శ్రీనివాస్ అన్నారు. తమకు ఒక్కగానొక్క కొడుకే అయినా ఏమాత్రం అధైర్యపడకుండా, దేశాన్ని గెలిపించమని దీవించి సరిహద్దులకు పంపించిన అజహర్ తల్లిదండ్రులు నిజంగా అభినందనీయులు, ఆదర్శవంతులని టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ప్రశంసించారు. అజహర్ వంటి వీరజవాన్ లను ఆదర్శంగా తీసుకుని యువత సక్రమమైన మార్గంలో క్రమశిక్షణతో ముందుకు సాగాలని, జీవితానికి లక్ష్యం ఏర్పాటు చేసుకుని, దానిని సాధించే విధంగా కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్-రమాదేవి దంపతులు తోపాటు జర్నలిస్ట్ నాగుల్ మీరా, సిహెచ్ కన్నాభాస్కర్ లు పాల్గొన్నారు.

# నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన




భీమదేవరపల్లి, మే 29(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు కొంగల రామచంద్రారెడ్డి అధ్యక్షతన నేత్ర, అవయవ, శరీర, చర్మ దానాలపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, అతిథులుగా కోఆర్డినేటర్ దళపతి, అధ్యక్షులు శంకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శరీర దానాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా 16 మంది గ్రామస్తులు నేత్ర, శరీర దానానికి ముందుకు వచ్చి అంగీకార పత్రాలను అందజేశారు. అవయవ దానానికి అంగీకరించిన వారిలో పెద్దపల్లి రాజయ్య, వెంకటమ్మ, మాదుగుల అశోక్ (శరీర దానం), ఆదరి శ్రీనివాస్, రాగం రమేష్, పత్తిపాక వేణు తదితరులు ఉన్నారు.

# యోగాతో ఆరోగ్యవంతమైన జీవితం




ఆత్మకూరు, మే 29(మేజర్ న్యూస్ సూర్య):యోగాతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని హోమియో వైద్యాధికారిణి డా. చైతన్య అన్నారు. గురువారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం లో అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలని సూచించారు. ఆరోగ్య సంరక్షణలో యోగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఫార్మసిస్ట్ హరిదాసు, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్వేత, ఎస్ ఎన్ ఓ భాగ్యమ్మ, ఆశా కార్యకర్తలు తోట అరుణ, పూజారి రమాదేవి, పెరుమాండ్ల అనిత అన్నపూర్ణ ,ఇరుసడ్ల విజయలక్ష్మి ,ఎలగొండ సుగుణ, కొమ్ము కొమల ,కోకిల రాధా, గ్రామస్తులు ఎండి మహమూద్, చింతపట్ల సురేందర్, బరుపట్ల పాప, తనుగుల గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు కొంగల రామచంద్రారెడ్డి అధ్యక్షతన నేత్ర, అవయవ, శరీర, చర్మ దానాలపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, అతిథులుగా కోఆర్డినేటర్ దళపతి, అధ్యక్షులు శంకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శరీర దానాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా 16 మంది గ్రామస్తులు నేత్ర, శరీర దానానికి ముందుకు వచ్చి అంగీకార పత్రాలను అందజేశారు. అవయవ దానానికి అంగీకరించిన వారిలో పెద్దపల్లి రాజయ్య, వెంకటమ్మ, మాదుగుల అశోక్ (శరీర దానం), ఆదరి శ్రీనివాస్, రాగం రమేష్, పత్తిపాక వేణు తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశం లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య






హనుమకొండ, మే 29, మేజర్ న్యూస్ సూర్య,హన్మకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, వరంగల్ ఎయిర్ పోర్ట్ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్యే లు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్సీ లు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లాల అధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# అభినందనలు తెలిపిన ఆర్ ఎం...



మహబూబాబాద్ మే 29 మేజర్ న్యూస్ (సూర్య)సరస్వతీ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించినందుకు వరంగల్ రీజియన్ లోని తొమ్మిది డిపోల డీఎంలు,సూపర్వైజర్లతో మహబూబాబాద్ డిపో లో ఆర్ ఎం విజయ భాను ఆధ్వర్యంలో డిప్యూటీ ఆర్ ఎం( %శీ%) భాను కిరణ్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని డిపోల డిఎం లను, టీం లను ఆర్ఎం సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ మున్ముందు ఎటువంటి చాలెంజ్ లు ఇచ్చినా కూడా విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ పుష్కరాల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ డిపో నుండి 15 మే 25 నుండి 26 మే 25 వరకు సరస్వతీ పుష్కరాల కొరకు ప్రత్యేక బస్సులను 58 బస్సులతో 166 ట్రిప్పులతో 28853 కిలోమీటర్లు నడపడం ద్వారా మహబూబాబాద్ డిపోకు ఆదాయం-2612160/రూపాయలు తో 90.53 ఈపికేతో 159 ఓఆర్ వచ్చినందున రీజినల్ మేనేజర్ విజయబాను గేట్ మీటింగ్ ద్వారా మహబూబాబాద్ డిపో ఉద్యోగస్తులను, మహబూబాబాద్ పరిసర ప్రయాణికులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ ఆర్ ఎం, డిప్యూటీ ఆర్ఎం, రీజియన్ లోని 9 డిపో మేనేజర్లు,సూపర్వైజర్లు, మెకానిక్ సూపర్వైజర్లు,తదితరులు పాల్గొన్నారు.